క్లుప్తంగా

నేడు సామాజిక తనిఖీ గ్రామసభ

తలకొండపల్లి: మండల పరిధిలోని చుక్కాపూర్‌లో మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 2020–23వ సంవత్సరం మార్చి వరకు ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులపై ఉదయం 10గంటలకు సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించబడుతుందని సర్పంచ్ కిష్టమ్మ సోమవారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, మహిళలు, అధికారులు, ప్రజలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

వ్యవసాయ న్యాయ సలహా కేంద్రం సమావేశం నేడు

ఆమనగల్లు: పట్టణంలోని రైతువేదిక భవనంలో ఈనెల 25న మధ్యాహ్నం 2గంటలకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ న్యాయ సలహాకేంద్రం సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి అరుణకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సీనియర్ న్యాయమూర్తి శ్రీదేవి హాజరవుతారని ఆమె వివరించారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

ఆమనగల్లు: పట్టణంలోని మండల పరిషత్‌ కార్యాలయ సమావేశపు హాలులో సోమవారం నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. సమావేశం 11 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా ఎంపీపీ అనితతో పాటు ఎంపీటీసీ సభ్యులు ఎవరూ సమావేశానికి హాజరవ్వలేదు. దాదాపు గంటపాటు ఎదురుచూసిన ఎంపీడీఓ ఫారూక్‌హుస్సేన్ సభ్యులు హాజరు కాకపోవడంతో సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. తిరిగి ఈనెల 25న ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామని ఎంపీడీఓ చెప్పారు. సమావేశంలో ఎంపీఓ శ్రీలత, ఏఈ కృష్ణయ్య, వ్యవసాయాధికారి అరుణకుమారి, ఎంఈఓ సర్దార్‌నాయక్, సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, లక్ష్మణ్, శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం



రేవంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మధుసూదన్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్: ఖమ్మం జిల్లాలో సోమవారం నిర్వహించిన నిరుద్యోగ నిరసన ర్యాలీలో పాల్గొనేందుకు వెళ్తున్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి పెద్దఅంబర్‌పేట ఓఆర్‌ఆర్ వద్ద పీసీసీ ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డిరంగారెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డిని శాలువాలతో సన్మానించి ఆయనతో కలిసి ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో పెద్దఅంబర్‌పేట కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి తదితరులున్నారు.

ఘనంగా సత్యసాయి ఆరాధనోత్సవం



అన్నదానం చేస్తున్న సత్యసాయి భక్తులు

ఆమనగల్లు: పట్టణంలో సోమవారం భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 12వ ఆరాధన మహోత్సవ వేడుకలను సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సత్యసాయి మందిరంలో ప్రత్యేక భజనలు చేశారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సత్యసాయి సేవాసమితి కన్వీనర్ దొంతు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు రాము, వెంకటేశ్, డాక్టర్ పుల్లయ్య, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, నారాయణసాగర్, సంజీవ్‌కుమార్, లింగం, ప్రభాకర్, తిరుపతయ్య, రాము, బ్రహ్మం, శ్రీధర్, రామాచారి, శ్రీనివాస్, శ్రీశైలం, శంకర్, అల్లాజీ, నందు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న మంగమ్మ తదితరులు

తుర్కయంజాల్: వార్డు అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షురాలు, 21వ వార్డు కౌన్సిలర్ మంగమ్మ అన్నారు. సోమవారం ఆమె లక్ష్మీ గార్డెన్స్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కందాల నరేందర్ రెడ్డి, భాస్కర్ రావు, బాలస్వామి, జగత్ రెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మినీ ప్లీనరీలో ఆరు తీర్మానాలు

కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు: బీఆర్‌ఎస్ మినీ ప్లీనరీలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులపై ఆరు తీర్మానాలు చర్చించి ఆమోదిస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీలక్ష్మీ గార్డెన్స్‌లో మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గ స్థాయి బీఆర్‌ఎస్ మినీ ప్లీనరీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మినీ ప్లీనరీని విజయవంతం చేయాలని ఆయన కోరారు. పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలోని 164 పంచా యతీలు, కల్వకుర్తి, ఆమనగల్లు మున్సిపాలిటీల్లోని 37మున్సిపల్ వార్డుల్లో బీఆర్‌ఎస్ జెండాలను ఆవిష్కరించాలన్నారు. అనంతరం ఆమనగల్లులో నిర్వ హించే మినీ ప్లీనరీ సమావేశానికి ప్రతీ గ్రామ పంచాయితీ, మున్సిపల్ వార్డు నుంచి 20మంది ప్రతినిదుల చొప్పున హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ ఆమనగల్లు మున్సిపల్ అధ్యక్షుడు పత్యానాయక్, బీ ఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అర్జున్‌రావు, నాయ కులు నిరంజన్‌గౌడ్, సయ్యద్ ఖలీల్, వెంకటయ్య, బాలస్వామి, బాలకృష్ణ, రమేశ్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూడంచెల విధానంతో విజయాలు

సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్: మూడంచెల పరిపాలనా వ్యవస్థతో స్థానిక సంస్థలు అద్భుత విజయాలు సాధిస్తున్నారని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. పరిపాలనా సౌలభ్యం కోసమే దేశంలో మూడంచెల పాలనా విధానాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. స్థానిక సంస్థలకు సంబంధించిన 29శాఖల అధికారాలు గ్రామ పంచాయతీలకు అందేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు నరేందర్‌రెడ్డి, మహేశ్, మల్లయ్య, సువర్ణ, వెంకటయ్యగౌడ్, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు నర్సింహా, మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, కార్యదర్శి జగన్ ఉన్నారు.



పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న లక్ష్మీనర్సింహారెడ్డి

అంధత్వ నివారణకే 'కంటి వెలుగు'

ఎంపీపీ కమ్లీమోత్యానాయక్



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

కడ్తాల్: అంధత్వ నివారణ కోసమే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ సభ్యుడు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గోవిందాయిపల్లి తండాలో సర్పంచ్ రామునాయక్‌తో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. పేదల ఆరోగ్యమే లక్ష్యంగా కంటి వెలుగు, బస్తీ దవాఖానాలు, టీ డయాగ్నోస్టిక్స్, మెడికల్ కళాశాలలు, ప్రభుత్వ ఆస్పత్రుల నిర్మాణం తదితర కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు లచ్చిరామ్‌నాయక్, ఉప సర్పంచ్ శిరీష, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

జాపాలలో..

మంచాల: మండల పరిధిలోని జాపాల గ్రామంలో సర్పంచ్ వాహిదా బేగం, ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లప్ప, డాక్టర్ శ్రవణ్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయండి

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు తిరుపతి

తలకొండపల్లి: ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు దుగ్గపురం తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ.. ఉద్యోగ నియామకాలను చేపట్టి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగ భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ ఏళ్లు గడిచినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీతో లక్షలాది మంది యువకులు రోడ్డున పడ్డారని.. వారికి నష్టపరిహారం అందజేసి తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

తలకొండపల్లి: మండల పరిధిలోని చంద్రధన మల్లికార్జునస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. వేద పండితులు విఠల్‌జీ, శివానందం గణపతిపూజ, కలశ స్థాపన, అంకురార్పణ, అభిషేకం, కర్పూర హారతి నీరాజనం, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్, షాద్‌నగర్, తదితర పట్టణాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు. గురువారం సాయంత్రం 4 గంటలకు ఎల్లమ్మ బోనాలు ఉంటాయని, మహిళలు బోనాలతో వచ్చి స్వామి వారి అనుగ్రహం పొందాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బక్కి కుమార్, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, నాయకులు, మహిళలు, నిర్వాహకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలను పరిష్కరించండి

డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్: వీఓఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని వీఓఏలు చేపట్టిన సమ్మె సోమవారంతో 7వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు కాంగ్రెస్ నేతలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. వీఓఏలకు పనికితగిన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, రూ.10లక్షల ఆరోగ్యబీమా, అర్హులకు సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా వీఓఏలు మోకాళ్లపై నిల్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, పట్టణ అధ్యక్షుడు రాంచందర్ నాయక్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు లక్ష్మయ్య, నాయకులు యాదయ్యగౌడ్, రాజేశ్, ఇమ్రాన్, చంద్రశేఖర్, రవి, యాదయ్య, శ్రీకాంత్, విజయ్, భానుకిరణ్, వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు జానకీరాములు కార్యదర్శి వనిత, కోశాధికారి జంగయ్య, సభ్యులు కవిత, అనుసూయ, సుధారాణి, శోభ, సునీత, అరుణ, కృష్ణవేణి, విజయ్, సుమన్, శ్రీలత, తానేశ్, ఇదమయ్య, శత్రు తదితరులు పాల్గొన్నారు.



మోకాళ్లపై నిల్చుని నిరసన తెలుపుతున్న వీఓఏలు

'ఈటల' దిష్టిబొమ్మ దహనం

పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌తో కుమ్మక్కై, రూ.25 కోట్లు తీసుకున్నారని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపణలు చేయడాన్ని డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ ఖండించారు. ఇందుకు నిరసనగా సోమవారం మండల కేంద్రంలో పార్టీనాయకులతో కలిసి ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాజేందర్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, ఎంపీటీసీ మాజీ సభ్యుడు లక్ష్మయ్య, చంద్రశేఖర్, రాజేశ్, యాదయ్యగౌడ్, ఇమ్రాన్, ఇమ్రాన్, విజయ్, మల్లయ్య,భానుకిరణ్, రవి, శ్రీకాంత్, రమేశ్, చంద్రశేఖర్, సత్యం, మహేశ్ పాల్గొన్నారు.

పూసల కులస్తులను ఎంబీసీలో చేర్చాలి

సంఘం రాష్ట్ర అభివృద్ధి వేదిక చైర్మన్ పురుషోత్తం

ఇబ్రహీంపట్నం: పూసల కులస్తులను ఎంబీసీలో చేర్చాలని ఆ కుల సంఘం రాష్ట్ర అభివృద్ధ/ వేదిక చైర్మన్ నూతనకంటి పురుషోత్తం డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఇబ్రహీంపట్నంలో మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారుతున్నా పూసల కులస్తుల రాతలు మారడంలేదన్నారు. రోడ్లపై, గ్రామాలల్లో తిరుగుతూ చిరు వ్యాపారులు చేసుకుంటూ జీవించే సంచార జాతులకు చెందిన పూసల కులస్తులకు న్యాయం చేయడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆరోపించారు ఎంబీసీలో కలుపేందుకు కూడా ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దివంగత సీఎం వైఎస్సార్ హయంలో పూసల ఫెడరేషన్ ఏర్పాటు చేసినా ప్రభుత్వం చైర్మన్లను నియమించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. తమ కులానికి చెందిన వారు ఒక్కరు కూడా చట్ట సభల్లో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా పూర్తిగా వెనుకబడి ఉన్నందునే తమ సమస్యలను పట్టించుకునే వారే కరువయ్యారన్నారు.

వైఎస్ షర్మిల అరెస్టు సరికాదు

వైఎస్సార్ టీపీ మండల అధ్యక్షుడు నరేశ్‌గౌడ్

కడ్తాల్: ప్రజా సమస్యలపై పోరాడుతున్న వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను అరెస్టు చేయడం సరికాదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నరేశ్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తున్నందునే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

'డంపింగ్ యార్డును తరలించొద్దు'

హయత్‌నగర్: పసుమాములలోని డంపింగ్ యార్డును మరో చోటుకు తరలించేందుకు చేస్తున్న ప్రయత్నాలను మానుకోవాలని గ్రామస్తులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం తమ గ్రామ పరిధిలోనే ఉన్న డంపింగ్ యార్డును తరలిస్తే అది రామాలయం సమీపంలోకి వస్తుందని, చెత్తా చెదారంతో ఆలయ పరిసరాలు అపరిశుభ్రంగా మారే అవకాశం ఉందని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, మాజీ సర్పంచ్ జైపాల్‌రెడ్డి తదితరులున్నారు.



కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

రేపు మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

మంచాల: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 2022–23 సంవత్సరానికి గాను మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 26న ఇంటర్వ్యూలు నిర్వహించున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆరుట్ల ఎస్‌బీఐ, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మంచాల, లోయపల్లి పరిధిలో దరఖాస్తుదారులు ఉదయం 10.30గంలకు ఈ ఇంటర్వ్యూలకు తప్పక హాజరవ్వాలన్నారు. దరఖాస్తుదారులు దరఖాస్తు ఫాంతో పాటు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్‌పుస్తకాలు వర్జినల్‌తో పాటుగా జిరాక్స్‌లు వెంట తీసుకురావాలని సూచించారు.

మృతుడి కుటుంబానికి 'సహకారం'



రజనికి సాయం అందజేస్తున్న చైర్మన్ విఠల్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్: బాటసింగారం రైతు సేవా సహకార సంఘం సభ్యుడు, కవాడిపల్లి గ్రామానికి చెందిన కందాడి శ్రీనివాస్‌రెడ్డి మార్చి 26న మృతి చెందాడు. దీంతో సహకార సంఘం చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి మృతుడి భార్య కందాడి రజినికి సోమవారం రూ.25వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కందాడి మహిపాల్‌రెడ్డి, మజీద్‌పూర్ సర్పంచ్ పోచంపల్లి సుధాకర్ రెడ్డి, సంఘం సిబ్బంది రాకేశ్‌గౌడ్ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌తో గొల్లకురుమల సంక్షేమం

జెడ్పీటీసీ సభ్యుడు దశరథ్‌నాయక్



మాట్లాడుతున్న దశరథ్‌నాయక్

కడ్తాల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం గొల్లకురుమల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తోందని జెడ్పీటీసీ సభ్యుడు దశరథ్‌నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చరికొండ గ్రామంలో బీరప్ప గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు మాట్లాడుతూ.. గొల్ల కురుమల సంక్షేమాన్ని గుర్తించింది కేవలం బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అన్నారు. కురుమ, యాదవ సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం గొర్రెల పెంపకం దారులకు రెండో విడత గొర్రెలను అందజేస్తుందని అర్హులందరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మనర్సింహగౌడ్, ఎంపీటీసీ సభ్యులు లు అద్దాల రాములుగౌడ్, లచ్చిరామ్‌నాయక్, పశువైద్యుడు భానునాయక్, కురుమ సంఘం చైర్మన్ శ్రీశైలం, ఫారెస్ట్ చైర్మన్ కృష్ణయ్య, తదితరులు పాల్లగ్రామంలో గొల్లకుర్మ సంఘం నాయకులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులపై సమీక్ష

- మండలాన్ని నంబర్ వన్‌గా ఉంచాలి
- ఎంపీపీ కృపేశ్



మాట్లాడుతున్న ఎంపీపీ కృపేశ్

ఇబ్రహీంపట్నం: ఉపాధి హామి పనుల్లో ఇబ్రహీంపట్నం మండలం నంబర్ వన్ కావాలని ఎంపీపీ కృపేశ్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనుల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల క్రితం జిల్లాలో మన మండలం ప్రథమ స్థానంలో ఉండేదన్నారు. ఇప్పుడు కొంత వెనుకబడ్డామన్నారు. కూలీలకు పనులు కల్పించడంలో ఉపాధి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ పథకం కింద 262 పనులు ఉన్నాయని, కూలీలకు అనుగుణంగా ఉండే పనులను ఎంపిక చేయాలని ఆయన సూచించారు. కూలీలకు పనులు కల్పిస్తే పేదలకు ఉపాధి కల్పించినట్లు అవుతుందన్నారు. ఉపాధి సిబ్బంది ఈ పనుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాస్, ఉపాధి హామీ అడిషనల్ పీడీ నీరజ, అసిస్టెంట్ పీడీ శుక్రనాయక్‌లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి

సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి

తలకొండపల్లి: ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాంపూర్‌లో సోమవారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఉపాధిహామీ పనులు–గ్రామాభివృద్ధిపై చర్చించారు. ఉపాధిహామీ పనులు సద్వినియోగం చేసుకుంటూ, పనులు దుర్వినియోగం కాకుండా చూడాలని సర్పంచ్ సూచించారు. ప్రజా సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని చెప్పారు. అనంతరం గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన పనుల గుర్తింపుపై చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మన్నెమ్మ, యాదయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహ, కార్యదర్శి రమేశ్, వార్డు సభ్యులు అంగన్‌వాడీ టీచర్, ఆశ వర్కర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతంగా చదివితే ఉజ్వల భవిష్యత్

సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధక్షుడు రాంరెడ్డి



విద్యా వలంటీర్లకు నగదు అందజేస్తున్న రాంరెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: విద్యార్థులకు చదువుతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను నేర్పించాలని సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఉప్పరిగూడ ప్రాథమికోన్నత పాఠశాలలో వార్షికోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాంరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు. విద్యార్థులు ఉన్నతంగా చదివితే ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుందన్నారు. ఇద్దరు విద్యా వలంటీర్లకు ఐదు నెలల జీతం రూ.50వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నారాయణ రెడ్డి, ఉపాధ్యాయుడు రంగారెడ్డి, ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పరమేశ్, శేఖర్, ఎస్‌ఎంసీ చైర్మన్ వెంకటేశ్, కోఆప్షన్ సభ్యుడు గోపాల్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులను వినియోగించుకోండి



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రాఘవులు

ఆమనగల్లు: వేసవిలో కూలీలకు ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం చేపడుతున్న ఈజీఎస్ పనులను సద్వినియోగం చేసుకోవాలని మాడ్గుల ఎంపీడీఓ రాఘవులు అన్నారు. నల్లచెరువు పంచాయతీలో పల్లెప్రగతిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లాడారు.

కుంట కట్టలు తొలగిస్తే క్రిమినల్ కేసులు

మైనర్ ఇరిగేషన్ ఏఈ రమేశ్‌నాయక్

తలకొండపల్లి: వ్యవసాయ పొలాల్లోని చెరువు, కుంట కట్టలను తొలగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మైనర్ ఇరిగేషన్ ఏఈ రమేశ్ నాయక్ హెచ్చరించారు. మండల పరిధిలోని దేవుని పడకల్ శివారు ప్రాంతంలోని ఓ వ్యవసాయ పొలంలో బజారు కుంట కట్ట ఉంది. పరిసర ప్రాంత రైతులు ఆ కుంట కట్టను తొలగించేందుకు నిర్ణయించారు. దీంతో స్థానిక రైతులు, కట్ట కింది పొలాల్లోని రైతులు, మత్స్యకారులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఏఈ రమేశ్‌నాయక్ సోమవారం బజార్ కుంట కట్టను పరిశీలించారు.



కుంట కట్టను పరిశీలిస్తున్న ఏఈ, రైతులు